రేపు కడపలో సెమినార్

- జయప్రదం చేయమని కోరుతూ పోస్టర్ విడుదల

..2లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం, 9 సెప్టెంబర్ 2025 | 8 పేజీలు

పోరు నష్టం.. పొందు లాభం

- వందేజగం కృష్ణార్పణం - ఊపిరి పీల్చుకున్న రైతాంగం

పోరు నష్టం పొందు లాభం అన్నారు పెద్దలు. పోరు నష్టం తెప్పిస్తుందేకానీ లాభం ఉండదనేది దానర్థం. కానీ ఇక్కడ ఇరుపార్టీల నాయకుల పోటీతత్వం రైతులకు లాభించిందని చెప్పవచ్చు. అందులో కొండప్రాంతం సమీపాన గ్రామాల చెరువులకు నీరందించడమంటే కష్టం. అసాధ్యమనుకున్న దాన్ని మన రాజకీయపార్టీ నాయకులు సుసాధ్యం చేశారు. అటు అధికార ఇటు ప్రతిపక్షపార్టీల పోటా పోటీ నెలకొన్న నేపథ్యంలో పులివెందుల, లింగాల మండలాల చెరువులకు నీరందించే మార్గం సుగమమైంది.

- విశాలాంధ్ర-పులివెందుల

లింగాల మండలం అంబకపల్లె సమీపంలోని గంగమ్మకుంట, అలాగే పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లి సమీపంలోని ఎర్రబల్లి చెరువులకు కృష్ణాజలాలు వచ్చాయి. గంటమ్మకుంట వద్ద ఈ నెల 2వ దేదీన మాజీ ముఖ్యమంత్రి జగన్, ఎంపీ అవినాష్‌రెడ్డిలు జలహారతి పట్టారు. తదుపరి వెనువెంటనే ఎర్రబల్లె చెరువునకు టిడిపి అగ్రనాయకులతో పాటు టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి, పులివెందుల జెడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డిల ఆధ్వర్యంలో నీటిని విడుదల చేశారు. దీంతో పులివెందుల నియోజకవర్గం మరోసారి రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఇక్కడ పాలకపక్షం, ప్రతిపక్షం మధ్య కొనసాగుతున్న పోటీలు రైతుల జీవితాల్లో అనుకోని మేలుకలిగించాయి. సాధారణంగా రాజకీయ పార్టీల మధ్య పోటీ అంటే పరస్పరం విమర్శలు, ఆరోపణలు, ప్రతిఆరోపణలు మాత్రమే మనం చూస్తుంటాం. కానీ ఈసారి పరిస్థితి భిన్నంగా మారింది. పోటీ రూపం రైతు పొలాలపై నీటి చుక్కలుగా జలజలమన్నది.

రైతుల పంటలకు ప్రాణాధారం

రైతు కోసం నీరు అన్నది ప్రాణం. కృష్ణాజలాల వలన పంటలకు కొత్త ఊపిరి లభిస్తోంది. చెరువులు నిండుతుండటంతో సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇరుపార్టీలు పోటీ పడి వదిలిన నీటితో అనేక ఎకరాల్లో సాగు సాఫీగా సాగుతుందన్న నమ్మకం రైతుల్లో కలిగింది. రాజకీయ లాభాల కోసం చేసిన పనైనా, చివరికి రైతు పొలంలో పచ్చని పంటల రూపంలో అది కనువిందు చేస్తోంది. సాధారణంగా పార్టీల మధ్య పోటీ సమాజంలో విభజనలకు దారితీస్తుంది. కానీ పులివెందుల సందర్భంలో మాత్రం అది రైతులకు మేలు చేస్తూ సాగుతోంది. ఇలాంటి పోటీ తత్వం నిరంతరం కొనసాగితే రాజకీయాల కన్నా వ్యవసాయం ముందుకు సాగుతుంది. పంటలతో రైతు సంతోషి స్తే, గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. రైతు నవ్వితేనే సమాజం బతుకుతుంది అనే సత్యం ఇక్కడ మరోసారి రుజువైంది. రాజకీయ లాభ నష్టాలు పక్కన పెడితే, రైతు పొలంలో నీటి బొట్టు పడితేనే నిజమైన విజయం. పులివెందులలో పాలక పతిపక్షాల పోటీ రూపంలో అది కనిపించింది. పార్టీల పోటీ రైతు పొలానికి నీరు అందిస్తే, ఆ పోటీ ఎప్పటికీ ఆగకూడదు.

అంబకపల్లెలో వైసీపీ జలహారతి

లింగాల మండలం అంబకపల్లె చెరువులకు ఇటీవల కృష్ణాజలాలను వైసీపీ నాయకులు విడుదల చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్వయంగా జలహారతి నిర్వహించి నీటిని విడుదల చేయడం అక్కడి రైతుల్లో ఉత్సాహం నింపింది. పల్లెలంతా పండుగ వాతావరణం నెలకొంది. చెరువుల్లో కృష్ణాజలాలు చేరుతుండగా రైతులు పొలాల్లో పచ్చని పంటల కలలు కంటూ ఆనందోత్సాహాలతో మునిగిపోయారు.

ఎర్రబల్లిలో టిడిపి ప్రతిస్పందన

ఇక అధికారపక్షం కూడా వెనుకడుగు వేయలేదు. అదే తరహాలో పులివెందుల మండలం ఎర్రబెల్లి చెరువుకు టిడిపి నాయకులు కృష్ణాజలాలను విడుదల చేశారు. అక్కడ కూడా జలహారతులు నిర్వహించి రైతులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. “వాళ్లు వదిలారుగా మేము వదిలాం” “మేము వదిలాముగా వీళ్లు వదిలారు” అన్న రీతిలో ఇరుపార్టీల మధ్య నీటి పోటీ నెలకొంది.

అర్జీదారులకు సంతృప్తికర పరిష్కారం

- కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: పలు సమస్యలతో కలెక్టరేట్‌కు వచ్చి వినతులు అందజేసిన అర్జీదారులకు అర్ధవంతమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశహాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది.

..మిగతా 2లో

రుణాల మంజూరుకు ప్రత్యేక శ్రద్ధ

విశాలాంధ్ర-రాయచోటి: ప్రభుత్వ పథకాలు ప్రజలకు సరైన సమయంలో చేరేందుకు బ్యాంకులు ప్రధాన పాత్ర పోషించాలని డిఆర్‌ఓ మధుసూదన్ రావు బ్యాంకర్లను సూచించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్‌లోని వీసీ హాలులో డిఆర్‌ఓ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ (డిసిసి), డిస్ట్రిక్ట్ లెవెల్

..మిగతా 2లో

చీనీ రైతులకు.. గిట్టుబాటు ధర కల్పిస్తాం

- రైతుల ముసుగులో రాజకీయం చేస్తే సహించం
- వైసిపి వాదనలు అర్థరహితం
- టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి బిటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: చీనీ రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి బిటెక్ రవి హామీనిచ్చారు. స్థానిక వ్యవసాయ మార్కెట్‌ఉ సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి మంగళవారం చేపట్టనున్న ధర్నా కారణంగాగనే ధరలు తగ్గాయన్నారు. కానీ రైతుల ముసుగులో రాజకీయం చేస్తే సహించమని హెచ్చరించారు. చంద్రబాబు నాయుడుది రైతుల పక్షపాతి ప్రభుత్వమన్నారు.

..మిగతా 2లో

యూరియా కొరతపై సీఎం సమీక్ష

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో రైతులకు అవసరమైన యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. సోమవారం సీఎం అన్ని జిల్లాల కలెక్టర్లతో యూరియా నిలువలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

..మిగతా 2లో

యూరియాను బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: నిత్యావసర వస్తువుగా ఉన్న యూరియాను బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సోమవారం అమరావతి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా యూరియా సరఫరా, ఉల్లి కొనుగోలు సంబంధిత అంశాలపై సి ఎస్ కే విజయానంద్ తో కలిసి జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు..ఈ వీడియో కాన్ఫరెన్స్ కు వైఎస్ఆర్ కడప

జిల్లా సచివాలయం నుండి వర్చువల్ విధానంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..రైతులకు ఎక్కడా యూరియా సమస్య లేకుండా చూడాలని, యూరియాని బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

..మిగతా 2లో

క్లుప్తంగా

విద్యార్థులకు వైద్యపరీక్షలు

విశాలాంధ్ర-తొండూరు: స్థానిక సోషల్ హాస్టల్ వెల్ఫేర్ అధికారి ఫరూక్ ఆధ్వర్యంలో సోమవారం వసతిగృహ విద్యార్థులకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆరిఫుల్లా వైద్యపరీక్షలు నిర్వహించారు. దగ్గు, పడిశం, జ్వరం, గాయాలు, విరేచనాలతో బాధపడుతున్న వారికి పరీక్షించి చికిత్స అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మల్లయ్య, ఆరోగ్య కార్యకర్తలు సతీష్, నాగేశ్వరమ్మ, ఆశాకార్యకర్త, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కడపలో భారీ ర్యాలీ, ఛలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలోని సమస్యలను పరిష్కరించాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం కడప కలెక్టరేట్ వద్ద ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. అంతకు ముందు మహవీర్ సర్కిల్ నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు సాకే హరి, జిల్లా అధ్యక్షులు శివ,యోగి వేమన యూనివర్సిటీ అధ్యక్షులు నరసింహుడు, నగర అధ్యక్షులు వంశీ కార్యదర్శి చెన్న కేశవ నాయకులు దినేష్ హరి, కిషోర్, సాయి, శ్రీను విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వృద్ధుడిపై పిచ్చికుక్క వీరంగం

విశాలాంధ్ర-మదనపల్లె: వృద్ధుడిపై పిచ్చికుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. ఈ సంఘటన సోమవారం గుర్రంకొండ మండలంలో జరిగింది. బాధితుని కుటుంబ సభ్యుల కథనం మేరకు.. మండలంలోని చెర్లోపల్లి పంచాయతీ, చిలకుంట గ్రామానికి చెందిన రెడ్డప్ప నాయుడు(70) ఇంటి ముందు కూర్చొని ఉన్నాడు. ఈ సమయంలో అటుగా వచ్చిన పిచ్చి కుక్క రెడ్డెప్పనాయుడిపై దాడిచేసి, తీవ్రంగా కరిచి గాయ పరిచింది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే బాధితున్ని మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యు లు ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రెఫర్ చేశారు.

ఎరువులను సమతుల్యంలో వాడాలి

విశాలాంధ్ర-రామాపురం: రైతులు సాగు చేసిన పంటలలో అధిక దిగుబడులు పొందాలంటే ఎరువులను సమతుల్యంలో పంటలు వేయాలని మండల ప్రత్యేకఅధికారిణి మెప్మ పీడీ లక్ష్మీదేవి రైతులకు సూచించారు. మండలంలోని నల్లగుట్టపల్లి, సరస్వతి పల్లిలో సోమవారం ఆమె క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా రైతులు ఉద్దేశించి మాట్లాడుతూ యూరియా వాడకంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేష్ రెడ్డి. రెండు గ్రామాల రైతు సేవ కేంద్రం వివిఏలు మనేనూర్ సాయి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో ఏ రైతుకు మేలు జరిగిందో చెప్పాలి

- మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప డిమాండ్

విశాలాంధ్ర-పులివెందుల: రైతుల ముసుగులో వైఎస్ఆర్సిపి నాయకులు మార్కెట్ యార్డ్ కు వచ్చి రాద్ధాంతం చేస్తున్నారని టిడిపి నాయకులు మాట్లాడడం సబబు కాదని, ఈ కూటమిప్రభుత్వంలో ఏ రైతుకు మేలు జరిగిందో చెప్పాలని సోమవారం పాత ఎమ్మెల్యే ఆఫీస్ నందు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 నుంచి 24 ఆగస్టు నెల వరకు టన్ను 30 నుంచి 45 వేల వరకు పలికేవని, మరి ప్రస్తుతం ఇప్పుడు పది నుంచి 12000 కూడా ధర పలకక పోవడంతో రైతులు దగాకు గురవుతున్నారన్నారు. సోమవారం మార్కెట్ యార్డులోచీని రైతులు చేస్తున్న నిరసన కార్యక్రమంలో వైకాపా నాయకులు రైతుల ముసుగులో రావాల్సిన అవసరం మాకు ఏముున్నదని ప్రశ్నించారు. అక్కడికి వచ్చినవారు అంతా రైతులేనని, రైతులకు మేలు చేసే విధంగా కూటమి నాయకులు చూడాలని అన్నారు. మాజీ మార్కెట్ యార్డ్ కూటమి ప్రభుత్వం ఓ పక్క ఉల్లిధర పతన మై రైతులు గగ్గోలు పెడుతుంటే మరోపక్క అరటి కాయలు టన్ను అయిదు వేలు పలుకుతుంటే, మిర్చి పంట పండించిన రైతుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు మేలు చేస్తే మేము కూడా స్వాగతిస్తామని వైఎస్ఆర్సిపి నాయకులు అన్నారు. బ్రాహ్మణపల్లి సమీపంలో ఉన్న అరటి కోల్డ్ ప్యాక్ హౌస్ ను మనుగడలోకి తీసుకువస్తే ఎంతోమంది రైతులకు మేలు జరుగుతుందన్నారు. రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే ప్రభుత్వం స్పందించే రైతులకు యూరియా అందించాలన్నారు. గతంలో వైకాపా ప్రభుత్వంలో చీని రైతు, ఉల్లి రైతులు, అరటి రైతులు గిట్టుబాటు ధర పలికేవని ఈ కూటమి ప్రభుత్వంలో గిట్టుబాటు ధర లేక రైతన్నలు కుదేలవుతున్నారని వారన్నారు. గత ప్రభుత్వంలో బయట వ్యాపారస్తులను ఆహ్వానించి వారితో మాట్లాడి వారితో ఇక్కడ చీనీ కాయలు కొనుగోలు కూడా చేయించడం జరిగిందన్నారు. తెలంగాణ నుండి కూడా పులివెందులకు వచ్చి చీని కాయలు అమ్ముకొని పోయిన పరిస్థితులు కూడా గత వైకాపా ప్రభుత్వంలో ఉండేదన్నారు. వెంటనే ప్రభుత్వాలు స్పందించి రైతులకు గిట్టుబాటు ధర అందించాలని వా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి సంయుక్త కార్యదర్శి దేరంగుల చంద్రమౌళి, అశ్వత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-వేముల: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజా మొయ్దీన్ అన్నారు. వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం సీజనల్ వ్యాధుల గురించి సమీక్ష నిర్వహించారు. ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శరణ్య, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, సీనియర్ అసిస్టెంట్ నరేష్, సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

చీనీ రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం

మొదటి పేజీ తరువాయి

రైతుల ముసుగులో వైసీపీ వాళ్లు వచ్చి ఇక్కడ ఏదైనా చేస్తే సహించమని ఘాటుగా హెచ్చరించారు. నిజంగా పంట పండించే రైతు వచ్చి ఇక్కడ కొట్లాడే హక్కు ఉందన్నారు. మార్కెట్‌లో రాత్రి పూట చీని కాయల ను కోసకుండా పూర్తిగా రద్దు చేస్తున్నామన్నారు. కేవలం ఉదయం నుండి సాయంత్రం వరకు మాత్రమే వేలం నిర్వహించేట్లుగా చర్యలు తీసుకున్నారు. అనంతపురం మార్కెట్ కన్నా ఇక్కడే రూ.1000, రూ.2000లు రైతులకు ఎక్కువ ధర లభిస్తోందన్నారు. చీనీ కాయలను గ్రేడింగ్ చేస్తే రైతులకు మరింత ఎక్కువ ధర వస్తుందన్నారు. వ్యాపారులతో రైతుల మాట్లాడి రైతుల కు మంచి ధర వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారు. మార్కెట్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ ఆధ్వర్యంలో కొత్త పాలకవర్గం ఏర్పాటు చేయడం జరిగిందని మార్కెట్ అధికారులు, రైతులతో సమావేశం ఏర్పాటు చేసి రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకుంటామన్నారు. రాబోయే రోజుల్లో కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా సానుకూలంగా ఉన్నారన్నారు. పులివెందుల మార్కెట్ ను నెంబర్ వన్‌గా అభివృద్ధి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

యూరియా కొరతపై సీఎం సమీక్ష

మొదటి పేజీ తరువాయి

కలెక్టర్ శ్రీధర్ చామకూరి తన క్యాంపు కార్యాలయం నుంచి హాజరయ్యారు. యూరియా నిల్వలపై తప్పుడు సమాచారాన్ని ఇస్తూ రైతులను రెచ్చగొట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ యూరియా నిలువలపై రైతులకు సమాచారాన్ని ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, ఈరోజు నాటికి జిల్లాలో ప్రైవేటు డీలర్లు రైతు సేవ కేంద్రాలలో అందుబాటులో ఉన్న యూరియా నిలువలపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మార్కెటింగ్ శాఖ అధికారులకు వివిధ సూచనలు చేశారు.

అర్జీదారులకు సంతృప్తికర పరిష్కారం

మొదటి పేజీ తరువాయి

కలెక్టర్ శ్రీధర్ పాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్డీసి వెంకటపతి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా చదువు ఊరంతా వెలుగు

విశాలాంధ్ర-సుండుపల్లె: అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర నాయక్ ఆధ్వర్యంలో మానవహారాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సుండుపల్లి మండలంలోని వయోజనులు చక్కగా విద్య నేర్చుకుని దేశ అభివృద్ధికి ప్రగతి బాటలు వేయాలని వయోజన విద్య యొక్క అవశ్యకతను ఇల్లాలు చదువు ఆవశ్యకతను విద్య నేర్చుకునే వ్యక్తి దేశాభివృద్ధికి ఏ రకంగా అక్షరాంధ్ర ర్యాలీలో ఉపయోగపడతారనేది సుండుపల్లి ప్రజలకు మానవహారం ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రవీంద్ర నాయక్ ఈవోపిఆర్డి వెలుగు ఏపీఎం వయోజన విద్య ఉపాధ్యాయులు పాల్గొన్నా

రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరక్షరాస్యత వల్ల ఏ రకంగా ఆటంకం కలుగుతుందో దోపిడీలు సాంఘిక అరాచకాలు సాంఘిక దురాచారాలు సాంఘిక అస్వాసతలకు రకంగా గురవుతున్నారు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల అధికారులతో పాటు ఎమ్మెన్నార్ కాలేజ్ పిల్లలు పాల్గొనడం జరిగింది.

యూరియాను బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

వచ్చే రబీ సీజన్ కు ఇప్పటి నుండే యూరియా సరఫరాకు ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి రైతులకు ఎరువులపై భరోసా, ఎరువులు దొరకవని ఆందోళనతో ఒకేసారి కొనుగోలు చేయకుండా నిల్వచేసి పెట్టుకోకుండా చూడాలని సీఎం సూచించారు. వై ఎస్ ఆర్ కడప జిల్లాలో ఉల్లి పంట కొనుగోలు కొరకు వ్యవసాయ మార్కెట్ కమిటీలు కమలాపురం, మైదుకూరులలో రెండు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఈనెల నాలుగో తేదీ నుండి ఉల్లి పంట కొనుగోలు ప్రక్రియ జరుగుతున్నదని, ఉల్లి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం చేస్తున్నదని,ఈ సీజన్‌లో ఉల్లి పంట పండించిన రైతులు మరో 10 రోజుల తరువాత పంట కోసేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి వివరించారు..ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ తో పాటుజిల్లా వ్యవసాయ ఉద్యానవన మార్కెటింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జువైనల్ హోమ్‌లో అన్నదానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: నగర పరిధిలోని 30వ డివిజన్లో రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డి జన్మదినం సందర్భంగాజువైనల్ హోమ్ లో అన్నదానం. కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు 30వ డివిజన్ టిడిపి కార్పొరేటర్ అభ్యర్థి జియావుద్దీన్ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం నగరంలోని జువైనల్ హోమ్ విద్యార్థులకు మధ్య తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మరియు జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాస్ రెడ్డి (వాసన్న)జన్మదినం వేడుక జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని భవిష్యతు లో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ప్రార్థనలు

చేశామనీ తెలిపారు. అనంతరం విద్యార్థుల కు విందు భోజనం ఏర్పాటు చేశారు. డివిజన్ నాయకులు బాలాజీ, రమేష్ బాబు, శేఖర్, ఇబ్రహీం ఇ మ్రాన్, గోవర్ధన్, ఆరిఫ్, మాలిక్, జహీర్, తెలుగుదేశం నాయకులు డాక్టర్ నజీమ్, 29 వ డివిజన్ ఇంచార్జ్ సయ్యద్ మహమ్మద్ షా పాల్గొన్నారు.

రుణాల మంజూరుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి

మొదటి పేజీ తరువాయి

రివ్యూ కమిటీ (డిఎల్ఆర్సి) బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మధుసూదన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు సరైన సమయంలో చేరేందుకు బ్యాంకులు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి, జిల్లా అభివృద్ధిలో ప్రభుత్వంతో పాటు బ్యాంకింగ్ రంగం భాగస్వామ్యం కావాలని సూచించారు. గృహ నిర్మాణ రుణాలపై ప్రత్యేక దృష్టి సారించి, అర్హులైన ప్రతి వ్యక్తికి రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని బ్యాంకులను కోరారు. కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు, ఆర్బిఐ ఎల్డిఓ నవీన్ కుమార్, స్టేట్ బ్యాంకు రీజినల్ మేనేజర్ కోటిరెడ్డి, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ సుశాంత్ కుమార్, నాబార్డ్ డిడియం విజయవిహారి, యూనియన్ బ్యాంక్ డిప్యూటీ రీజినల్ హెడ్ బాషా, కేడీసీసీ బ్యాంక్ సీఈఓ రాజమణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

10న కడపలో సెమినార్

మొదటి పేజీ తరువాయి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: 10న కడప యుటిఎఫ్ భవన్‌లో సాయంత్రం 5.30కి జరిగే ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల సెమినార్ ను జయప్రదం చేయాలని సేవ్ పబ్లిక్ సెక్టార్ కమిటీ కన్వీనర్ రఘునాథరెడ్డి, ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ సంఘాల సమన్వయ కమిటీ నాయకులు శ్రీనివాసులు రెడ్డి, అజీజ్, అవధానం శ్రీనివాస్, లక్ష్మీ రాజా, మహేష్, జగదీష్, లలిత పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అక్బర్ బాషా, అయ్యవారు రెడ్డి, వారిజాతమ్మ, రాజు, కుమార్, కిషోర్, సాదక్ తదితరులు పాల్గొన్నారు.

గుప్తనిధి తవ్వకాల కలకలం

విశాలాంధ్ర-రామసముద్రం : మండలంలోని ఆర్ నడుంపల్లి వద్ద కొండపై వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన వాలీశ్వర స్వామి గుడిలో గుప్త నిధి తవ్వకాలు కలకలం రేపింది సోమవారం కొండపైకి భక్తులు వెళ్లడంతో విషయం బయటపడింది గడచిన కొన్ని సంవత్సరాల క్రితం మండలంలో కొన్ని పురాతన ఆలయాలలో గుప్తనిధి తవ్వకాలు జరిగాయి తిరిగి మళ్లీ గుప్తనిధి ముఠా మండలంలో ప్రవేశించిందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు పురాతన ఆలయాలలో నిధుల కోసం ఇలాంటి దురాగతాలకు పాల్పడు తుంటారు. పోలీసులు నిందితులను పట్టుకుం టారా లేదా అని వేచి చూడాల్సిందే అని ప్రజలు చెప్పుకుంటున్నారు.

మదనపల్లి జిల్లా పై అధికారిక ప్రకటన చేయాలి..ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయాలి

త్వరలో మంత్రివర్గ ఉప సంఘాన్ని కలవనున్న మదనపల్లి జిల్లా సాధన నేతలు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి జిల్లా సాధన కోసం గత ప్రభుత్వంలో రెండు సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేసి మదనపల్లిని జిల్లా చేయాలని రాజకీయ డిమాండ్ ను ఏర్పరిచే దిశగా ఉద్యమాలు కొనసాగాయని ఆ ఉద్యమాల ఫలితంగా ఇప్పటి కూటమి ప్రభుత్వం మదనపల్లి జిల్లా చేస్తామని హామీ ఇచ్చిందని బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు చందు తెలియజేశారు. మదనపల్లిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మదనపల్లి జిల్లా సాధన ఉద్యమకారుల ఆత్మీయ సమావేశం జరిగింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో జరుగుతున్నటువంటి మదనపల్లి జిల్లాపై వస్తున్న కథనాల దృష్ట్యా మంత్రివర్గ ఉప సంఘం మదనపల్లి ప్రాంతంలో పర్యటన జరగని దృష్ట్యా, జిల్లాల పైన రాజంపేట రాయచోటిలో జరుగుతున్న చర్చల నేపథ్యంలో మదనపల్లి జిల్లా అంశాన్ని అధికారికంగా ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అధికారిక ప్రకటన వచ్చేంతవరకు మదనపల్లి జిల్లా సాధన ఉద్యమకారులు ప్రభుత్వ మంత్రివర్గ ఉపసంఘాన్ని కలిసి నివేదిక త్వరలో అందజేస్తారని ఈ సభ్యులు తెలియజేశారు. అలాగే అక్రమంగా అప్పటి ప్రభుత్వం మదనపల్లి జిల్లా సాధన ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఈ ప్రభుత్వం విధిగా తొలగించాలని మదనపల్లి జిల్లా సాధన నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి జిల్లా సాధన నాయకులు యమల సుదర్శనం, మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాం, దారం అనిత, తంబళ్లపల్లి నియోజకవర్గ నాయకులు సురేంద్ర యాదవ్, మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రెడ్డి సాహెబ్, కమ్యూనిస్టు పార్టీ నాయకులు కృష్ణప్ప, ఆటో యూనియన్ చేసిన నాయకులు రెడ్డి భాష శ్రీరాములు, చేనేత సంఘ నాయకులు నాగరాజు, స్వచ్ఛంద సంస్థ నాయకులు లలితమ్మ లక్ష్మీ, ఆనంద్, మైనార్టీ నాయకులు కరీముల్లా, క్రిస్టియన్ నాయకులు క్రిస్టఫర్, ఎస్టీ నాయకులు దివాకర్, ఎస్ఎఫ్ విద్యార్థి సంఘ నాయకుడు మాధవ, మురళి , మున్సిపల్ వర్కర్స్ నాయకుడు ముబారక్, బహుజన సేన నాయకులు గిన్నెలు మనోహర్ రెడ్డి, భాను ప్రకాష్,సొట్ట రెడ్డి, మావిళ్ల వెంకటేష్, నూర్ ఆలమ్.. తదితరులు పాల్గొన్నారు.

ఆకలి,దప్పులు తీర్చుదాం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పోలీస్ స్టేషన్‌లో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ కార్యక్రమంలో అన్నం మిగలడంతో ఆ అన్నం పార వేయకుండా వృధా చేయకుండా మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థకు రాత్రి సంప్రదించారు. ఆహారాన్ని స్వీకరించి పీలేరు ఆర్టీసీ బస్టాండు, మార్కెట్ యార్డ్ పరిసరాల్లో రోడ్లపై నటువంటి యాచకులకు నిరుపేదలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఇంచార్జ్, ఆదిల్ ఖాన్ మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, (మేము సైతం) షాహీన్ షా మోదీన్ భాష(జావీద్) తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు ప్రజలు చైతన్యవంతులు కావాలి

విశాలాంధ్ర-రాయచోటి:సమాజంలో ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు ప్రజలందరూ చైతన్యవంతులు కావాలని చిన్నమండెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ వి.సాంబశివ అన్నారు. చిన్నమండెం ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రజా చైతన్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధి సుఖ వ్యాధులు పై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సును ఉద్దేశించి హెడ్మాస్టర్ సాంబశివ మాట్లాడుతూ యువతి యువకులు చెడు వ్యసనాలకు డ్రగ్స్ వాడడం వల్ల కలిగే నష్టాలు వివరించారు. అలాగే రాయచోటి మోడల్ స్కూలు విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధి అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సును ఉద్దేశించి ప్రజా చైతన్య సేవా సంఘం ప్రాజెక్టు మేనేజర్ స్వాతి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది ఎలా వ్యాపించదు ఎయిడ్స్ వ్యాధి నివారణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్నచూపు లేకుండా సమాజంలో కలిసి జీవించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిరంజీవి ఉపాధ్యాయులు పిసిఎస్ఎస్ ప్రాజెక్ట్ సిబ్బంది సుహాసిని, శివరాణి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నాగరాజ భౌతికాయానికి నివాళి

విశాలాంధ్ర-సంబేపల్లె: మండల పరిధిలోని సంబేపల్లెలో అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన చిన్న బొరుగు నాగరాజ భౌతికకాయానికి రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు నివాళులర్పించారు. బ్రెయిన్ స్ట్రోక్‌తో తిరుపతిలో చికిత్స పొందుతూ నాగరాజు మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని సోమవారం వారి స్వగ్రామంలో జరిగిన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ గోపాల్, టిడిపి నాయకులు శేషాద్రి రెడ్డి, రామచంద్ర, భాస్కర్, రెడ్డన్న, గంగులయ్య పాల్గొన్నారు.

వ్యవసాయ ఎరువుల బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలి : సీపీఐ

విశాలాంధ్ర- మదనపల్లె: దేశవ్యాప్తంగా నెలకొన్న రైతుల పంటలకు అవసరమయ్యే ఎరువులు కొరతను తగ్గించాలని సిపిఐ ఆధ్వర్యంలో మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణప్ప, కార్యవర్గ సభ్యులు సాంబశివ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతు పంట పొలాలకు అవసరమయ్యే ఎరువులు కొరత పెరిగిందని, రైతులు అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ఎరువులు కొరతను ఆసరాగా చేసుకుని ప్రైవేట్ షాపులు బ్లాక్ మార్కెట్లో అధిక రేట్లు పెంచి వ్యాపారస్తులు సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కే మురళి, మదనపల్లి మండల కార్యదర్శి రెడ్డి శేఖర్, పట్టణ కార్యదర్శి మాధవ్,దేవా, తిరుమల, రైతు సంఘం నాయకులు మోహన్ ఎండపల్లి వెంకటరమణ, టిహెచ్పి ఎస్ జిల్లా అధ్యక్షులు హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ మానటరింగ్ సమావేశం నిర్వాహించాలి

వాల్మీకిపురం తహశిల్దార్‌కు ఎస్సీఎస్టీ నేతల డిమాండ్

విశాలాంధ్ర-వాల్మీకిపురం :వాల్మీకిపురం తహసీల్దార్ కార్యాల యంలో ఏడాది క్రితం రెవెన్యూ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ మానటరింగ్ సమావేశాన్ని నిర్వహించేవారని,ఏడాదిగా మానట రింగ్ సమావేశాన్ని అధికారులు నిర్వహించక పోవడంతో మండలంలో ఎస్సీ, ఎస్టీల సమస్యలు అధికమై పోయాయని రాష్ట్ర గిరిజన సంఘం నాయకులు జీవీ, రమణ, మాలమహానాడు నాయకులు సుధాకర్లు ఎస్టీ, ఎస్సీ సంఘం నాయకులతో కలిసి సోమవారం స్థానిక తహసీల్దార్ పామిలేటికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో వ్యవసాయ, స్మశాన, భూములు, దారి, ఎన్ఆర్జీఎస్, సీసీరోడ్లు తదితర సమస్యలు ఎన్నో ఉన్నాయన్నారు. ఈ సమస్యలతో నిత్యం దళితులు, గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైన అధికారులు యధావిధిగా మానటరింగ్ సమావేశాన్ని నిర్వహించి, నిరుపేద గిరిజన, దళితుల సమస్యలను పరిష్కారించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నేతలు వెంకటస్వామి, శివయ్య, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

మిథున్ రెడ్డిని కలసిన మైనారిటీ నేత షేక్ హనీఫ్

విశాలాంధ్ర-పీలేరు: వైసీపీ కలికిరి గ్రామ కమిటీ అధ్యక్షులుగా నియమితులైన షేక్ హనీఫ్, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని హైదరాబాదులో నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ గ్రామ కమిటీ అధ్యక్ష బాధ్యతలు తనపై ఉంచినందుకు, తనను విశ్వసించి ఈ పదవి ఇచ్చినందుకు పార్టీ నేతలకు, ముఖ్యంగా మిథున్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. మిథున్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీకి మరింత బలాన్ని చేకూర్చేలా హనీఫ్ పనిచేయాలని సూచించారు. గ్రామ ప్రజల నమ్మకం నిలబెట్టుకోవడమే కాకుండా, పార్టీ సిద్ధాంతాలను అందరికీ చేరవేయాలని, కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైసిపి గ్రామ కమిటీ సభ్యులు జాకీర్,సుభహాన్, జావీద్ పెద్ద సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు, అభిమానులు, కలికిరి పట్టణ యువత పాల్గొన్నారు.

5ఎంవిఏ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో 8ఎంవిఏ ట్రాన్స్‌ఫార్మర్

విశాలాంధ్ర-వాల్మీకిపురం :వాల్మీకిపురం విద్యుత్ సబ్‌స్టేషన్లో 5 ఎంవిఏ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో 8 ఎంవిఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ను విద్యుత్ శాఖ ఎస్ఈ చంద్రశేఖర్ సోమవారం ప్రారంభించారు. ఎంవిఏ ట్రాన్స్‌ఫార్మర్ చార్జ్ చేసిన అనంతరం ఎస్ఈ మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలో రెండు 5 ఎంవిఏ ట్రాన్స్‌ఫార్మర్లతో విద్యుత్ లోడు సరిపోక వ్యవసాయానికి గృహ అవసర విద్యుత్ సరఫరాలో లో ఓల్టేజ్ తో పాటు తీవ్ర అంతరాయం ఉండేదన్నారు. ఈ సమస్యను గమనించిన పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తక్షణమే లోడు పెంచి సరఫరాలో సమస్యలను తొలగించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడంతో వాల్మీకిపురంలో 8 ఎంవీఏ ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేశారన్నారు.మార్కెట్లు కమిటీ చైర్మన్ కోసూరి చంద్రమౌళి, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, సర్పంచి రాజేంద్రచారిలు మాట్లాడుతూ ఎమ్మెల్యే చొరవతో ఓల్టేజ్ సమస్యను పరిష్కారాపై స్పందించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియ జేశారు ఈ కార్యక్రమంలో డీఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఎలఅర్డీఈ డీఈ విజయ భాస్కర్, ప్రొటెక్షన్ ఏఈ సుబ్రహ్మణ్యం, ట్రాన్స్ ఫార్మర్ ఏఈ రఫీ, ఏఈ రాజశేఖర్, లైన్ మెన్ శేషాద్రిరెడ్డి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం ఏఐఎస్ఎఫ్ నేత కె.మాధవ్

విశాలాంధ్ర-మదనపల్లె: మెడికల్ కళాశాలలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నడపాలని ఏఐఎస్ఎఫ్ మదనపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మాధవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ఇప్పటికే యంత్రాంగంలో ఆరంభించిన 10 మెడికల్ కాలేజీలను పిపిపి పేరుతో ప్రైవేటువరం చేయాలనుకోవడం దారుణమన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే వైద్య కళాశాలలు టేలంట్కు సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తాయన్నారు. అదే ప్రయివేటు యాజమాన్యాలు సంపన్నులకే సీట్లు ఇస్తారన్నారు. ప్రైవేట్ ఆజమాయిషిలో ఫీజులు, అడ్మిషన్లు వాటిలో డొల్లతనం అనేక సందర్భాల్లో బయటపడిందన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ పేరుతో మెడికల్ కాలేజీల్లో ఉన్న రిజర్వేషన్ సీట్లలో సగం సీట్లను లక్షలకు అమ్ముకునే జీవో 107, 108లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని కూడా ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్ప జెప్పి చేతులు దులుపు కోవాలనుకోవడం దుర్మార్గం అని అన్నారు. ఆరోగ్య సేవలను కూడా ప్రభుత్వమే అందించే విధంగా వైద్యశాలలను అభివృద్ధి చేయాలన్నారు. వైద్యరంగంలో పి3 పేరుతో ప్రైవేటు పరం చేయడం, వెనక్కుతీసుకోవాలని. లేకుంటే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇంకా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని విద్యాశాఖ మంత్రులకు, విద్యాశాఖ అధికారులకు తీవ్రంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమానికి సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణప్ప, మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి మురళి, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి సాంబశివ, పట్టణ కార్యదర్శి తిరుమలప్ప మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా గర్ల్స్ కన్వీనర్ భవిత, మదనపల్లి నియోజకవర్గ సహాయకార్యదర్శి సాయికిరణ్,మదనపల్లి నియోజకవర్గం గర్ల్స్ కన్వీనర్ నవ్యశ్రీ,నాయకుల తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫిజియోథెరపీ వేడుకలు

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: వీ.ఎస్.ఎం కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి నందు ప్రపంచ ఫిజియోథెరపీ రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొద్దుటూరులో ప్రముఖ ఆర్థో డాక్టర్లు, ఫిజియోథెరపిస్టులు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఫిజియోథెరపీ ప్రాముఖ్యత గురించి వివరించారు. మానవతా దృక్పధంతో కూడిన వృత్తి అని కొనిఆడారు. డిప్లమా పూర్తి అయిన తర్వాత ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉద్యోగ అవకాశాలు గురించి వివరించారు. కేవలం ధనాపేక్ష కోసమే కాకుండా మానవత్వంతో కూడిన వైద్యం చేయాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. రమేష్ ఆర్థో, ,డా.సత్య ప్రవీణ్‌కుమార్, ఫిజియోథెరపిస్ట్ డా.కృష్ణమోహన్, వీరకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు : మేనేజర్ చంద్రకళ

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే బ్యాంక్ ఆఫ్ ఇండియా లక్ష్యం అని బ్యాంక్ మేనేజర్ చంద్రకళ పేర్కొన్నారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా 125 సంవత్సరాల వేడుకలను బ్యాంక్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ చంద్రకళ మాట్లాడుతూ ఖాతాదారుల సేవలో 125సంవత్సరాలు పూర్తి చేసుకున్న మా బ్యాంక్ ఖాతాదారులకు సేవలు అందించడంలో ముందంజలో ఉందన్నారు. గత 5సంవత్సరాలుగా మా వ్యాపార అభివృద్ధి 122కోట్లకు చేరుకొని మంచి గుర్తింపు సాధించిందన్నారు. బ్యాంక్ ద్వారా హౌసింగ్ లోన్స్, వ్యాపార అభివృద్ధి రుణాలు, అలాగే ఎడ్యుకేషనల్ లోన్స్, రైతులకు క్రాప్ లోన్స్, గోల్డ్ లోన్స్, చిరు వ్యాపారస్థులకు రుణాలను అందించి సహకరిస్తున్నామని అన్నారు. ఇండియాలో మొత్తం 500బ్రాంచ్‌ల ద్వారా సర్వీసు అందిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రుణాలను సైతం అందించి ఆయా వర్గాల అభివృద్ధి ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

శక్తివంతమైన ఇందనం విద్య

విశాలాంధ్ర – రైల్వేకోడూరు: ప్రపంచ ప్రగతి రథానికి శక్తివంతమైన ఇందనం విద్యే అని వైకోట గ్రంథాలయ లైబ్రేరియన్ ఎం సుధాకర్ పేర్కొన్నారు. సోమవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా వైకోట గ్రంథాలయంలో లైబ్రేరియన్ అద్వర్యంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. సిద్ధార్థ యువి స్కూల్ విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు తదితరులు పుస్తక ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు.

పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజనను సద్వినియోగం చేసుకోవాలి-ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వరద రాజులరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఆదిత్య మాల్ లో ఎల్విన్ ఎనర్జీ కంపెనీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సోలార్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యత ఇస్తోన్నదని తెలిపారు. భవిష్యత్తులో సోలార్ ప్యానెల్ పైనే ఆధార పడాల్సిన అవసరం ఉందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎల్విన్ ఇండస్ట్రీస్ ఎండి విజయ భాస్కర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన 223,000 విలువ కాగా 78,000 రూపాయలు ప్రభుత్వ సబ్సిడీ, 1,22,000 రూపాయల వరకు బ్యాంక్ లోన్, రూ. 23,000 ఖాతాదారుని వాటా వుంటుందని వివరించారు. కాగా ప్రొద్దుటూరులో ఖాతాదారుని వాటాను నిర్వాహకులు రాయితీ ఇస్తున్నారని వివరించారు. ఈ సోలార్ ప్యానెల్ ఓసిలకు రూ.1350 , బిసిలకు రూ. 1150 నెలకు ఈఎంఐతో అందుతుందని, సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసుకున్న వారు గృహావసరాలు పోనూ మిగిలిన విద్యుత్‌ను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కావున ప్రొద్దుటూరు, పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, టిడిపి పట్టణ అధ్య క్షులు ఈవి సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ మున్సి పల్ వైస్ ఛైర్మన్ జబీవుల్లా, వాల్మీకి బోయ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, టౌన్ బ్యాంక్ ఛైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి, రాఘవరెడ్డి, టిడిపినేతలు ఆనంద భార్గవ రెడ్డి, మాడం సుధాకర్ రెడ్డి కుతుబుద్దీన్ తలారి రమేష్ కాచన శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే షాజహాన్ బాషా

విశాలాంధ్ర-రామసముద్రం : అభివృద్ధి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమని మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పునరుద్ఘాటించారు. మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌లో నూతనంగా హెవీ లోడింగ్ పవర్ ట్రాన్స్ఫార్మర్‌ను షాజహాన్ బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల రైతాంగానికి నాణ్యమైన విద్యుత్ పగటిపూట 9 గంటలు అందచేయడానికి హెవీ లోడింగ్ కెపాసిటర్లు నూతనంగా నిర్మించినట్లు తెలిపారు. సబ్ స్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటారు అనంతరం మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ మదనపల్లి డిఇ గంగాధరం వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు యూరియ కొరత తీర్చాలి : సీపీఐ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్రంలో యూరియా కొరత తీర్చాలని, ఎరువుల కేటాయింపులో రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అధిక ధరలకు విక్రయించే డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య, పి.సుబ్బరాయుడులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎరువుల కొరత పర్యావసానం యూరియా అందుబాటులో లేకపోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, గతేడాది ఇదే సీజన్‌లో ఎటువంటి యూరియా కొరత సమస్య రాలేదని అన్నారు. 20శాతం మాత్రమే రైతు సేవా కేంద్రాలకు మరియు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు సరఫరా చేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపు వారు ఒక బస్తా యూరియా 45కేజీలు రూ.266కు అమ్మాల్సి ఉండగా, బ్లాక్ మార్కెట్‌లో రూ.300నుంచి 400వరకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. కావున రైతులకు యూరియా కొరత తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సమితి సభ్యులు దేవరశెట్టి నరసింహా, మచ్చా శ్రీను, వసంతరావు, మద్దిలేటి, దస్తగిరి, ప్రమీల, పీటర్, గోవిందరెడ్డి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఉనికి చాటుకునేందుకే రైతు పోరుబాట : ఆర్ జె వెంకటేష్

విశాలాంధ్ర-మదనపల్లి :వైసిపి తన ఉనికిని చాటుకునేందుకే రైతు పోరుబాట కార్యక్రమం చేపట్టిందని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్ జె వెంకటేష్ విమర్శించారు. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలోని తన కార్యాలయం లో ఆయన మాట్లాడారు. వైసీపీ తన ఉనికిని చాటుకునేందుకే రైతు పోరు కార్యక్రమం చేపట్టిందని ఇలాంటి కార్యక్రమాలను ప్రజలు నమ్మరని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హెరిటేజ్ లో ఉల్లిపాయలు అమ్ముతున్నారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. హెరిటేజ్ లో కేవలం పాలు, పాల పదార్థాలు మాత్రమే అమ్ముతారని కూడా తెలియకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.యథా రాజా తథా ప్రజ అన్నట్టు స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నిస్సార్ అహ్మద్ కూడా నిజా నిజాలు తెలుసుకోకుండా కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం పరిపాటి అయిందన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ బీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, చాంద్ భాషా ఎక్స్ ఎంపీటీసీ బాలినేని చంద్రశేఖర్ నాయుడు, కృష్ణప్ప, మణి ప్రకాష్, సి. బాలాజీ పాల్గొన్నారు.

యూరియా అందక కష్టాల్లో అన్నదాతలు

విశాలాంధ్ర-కొండాపురం: రైతులకు యూరియా సకాలంలో అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, యూరియా కొరత తీర్చాలని డిమాండ్ చేస్తూ సిపిఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియచేసారు. అనంతరం తహసీల్దార్ గురప్ప, సబ్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ రెడ్డి లకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా కొరత లేదని అధికార పార్టీ నాయకులు చెబుతున్నప్పటికీ వాస్తవ రూపంలో రైతులకు అందుబాటులో లేవని పేర్కొన్నారు. కేంద్రం వస్తున్న యూరియాలో 80 శాతం బ్లాక్ మార్కెట్ కేవలం 20 శాతం మాత్రమే రైతు సేవా కేంద్రాల ద్వారా అధికార పార్టీ నాయకుల చేరుతుందని ఆరోపించారు. దీనివల్ల వ్యాపారస్తులు అధిక ధరలకు విక్రయిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఎరువులు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని, అధిక ధరలకు విక్రయించే వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, వెంకట రమణ, సుదర్శన్ రెడ్డి,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా వినియోగంపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర- పెద్దతిప్పసముద్రం: యూరియా వినియోగం పై రైతులకు అవగాహన సదస్సు అంకిరెడ్డిపల్లి ఆర్‌బికె కేంద్రంలో సోమవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ అధికారి ప్రేమలత ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. యూరియా ఎక్కువ వాడటం వల్ల కలిగే నష్టాలను రైతులకు ఏవో తెలియజేసింది. పంటలకు యూరియా తక్కువ వినియోగించాలని శాస్త్రవేత్త తెలియజేసినట్లు తెలిపారు. వర్మీ కంపోస్ట్ పశువుల ఎరువులను వినియోగించడం వలన పంట దిగుబడి ఎక్కువ వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీరాములు నాయక్, మండల అభివృద్ధి అధికారి అబ్దుల్ కలాం ఆజాద్ రైతులు పాల్గొన్నారు.

చెత్త నిల్వలు లేకుండా జాగ్రత్తగా ఉండాలి

విశాలాంధ్ర-కొండాపురం:కొండాపురం మండలంలోని ఎస్.తిమ్మాపురంలో జిల్లా పరిషత్ సీఈఓ ఓబులమ్మ పర్యటించారు. ఈ పర్యటనలో ముఖ్యంగా గ్రామంలో చెత్త సేకరణ గురించి ఎంపీడీఓ నాగప్రసాద్ నుండి వివరాలు తెలుసుకున్నారు. చెత్త నిల్వలు లేకుండా ప్రతి రోజు ఇళ్ల వద్ద నుండి చెత్త సేకరించాలని, చెత్త నిల్వల వల్ల దోమలు వ్యాప్తి పెరుగుతుందని దీనితో విష జ్వరాలు, అంటువ్యాధులు ప్రబలతాయని జాగ్రత్తగా ఉండాలని, ప్రజలు కూడా చెత్త ఇళ్ల పరిసరాల్లో నిల్వ చేయకుండా, ఎక్కడ పడితే అక్కడ పడేయరాదని సూచించారు.

పీటీఎంలో గుర్తు తెలియని వ్యక్తి చోరీ

విశాలాంధ్ర-ముద్దనూరు :నగదు కోసం ఎటిఎం వెళ్లిన వ్యక్తి వద్దనుండి గుర్తు తెలియని వ్యక్తి కార్డు అపహరణ చేసి నగదు చోరీ చేసిన ఘటన సోమవారం చోటు చేసుకుందని సిఐ దస్తగిరి తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం యామవరం గ్రామానికి చెందిన బాబా ఫక్రుద్దీన్ నగదు కోసం స్థానిక స్టేట్ బ్యాంకు వద్దకు వద్దకు వెళ్లగా అక్కడ ఉన్న గుర్తు తెలియని సహాయం కోరగా అతనికి పిన్ మార్చాలని మాయమాటలు చెప్పి అతని వద్ద వున్న నకిలీ ఎటిఎం కార్డు ఇచ్చి కార్డు అతను తీసుకొని చిలంకూర్ వద్ద ఉన్న ఎటిఎం నుండి 30 వేలు నగదు తీసాదని తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు.సిఐ మాట్లాడుతూ ఎవరైనా సహాయం కొరకు గుర్తు తెలియని వ్యక్తుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఏదైనా సమాచారం బ్యాంకు సిబ్బంది ద్వారా తెలుసుకోవాలని సూచించారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం: చమర్తి

విశాలాంధ్ర-రాజంపేట: బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిధి వరం లాంటిదని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలిపారు. సోమవారం రాజంపేట టిడిపి కార్యాలయంలో పలువురి బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: మండలం లోని చిన్నముక్క పల్లి పరిధిలోని కుమ్మరి మి ట్టలోని ప్రజల తాగునీటి సమస్యను పరిష్క రించాలని, సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మహిళలతో నిరసన తెలిపారు. అ నంతరం ఆర్డీఓ శ్రీనివాసులకు వినతి పత్రం సమర్పించారు. సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మహేష్, రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసుల, మాట్లాడుతూ చెన్నముక్కపల్లి, పరిధిలో ఉన్న కుమ్మరి మిట్టలో దాదాపు 450కుటుంబాలు నివసిస్తున్నారు, కానీ కనీసం తాగడానికి గుక్కెడ మంచినీళ్ల కోసం పంచాయతీ కార్యాలయం చుట్టూ గ్రామస్థాయి నాయకుల అధికారుల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే వస్తున్నా పంచాయితీ ఉప్పు నీళ్ల కనీసం 15 రోజులకు ఒక్కసారి వచ్చేవి అవి కూడా గత నెల రోజులుగా రాకపోవడంతో రోజువారి కూలి పనులు చేసుకునే ప్రజలు డబ్బులు పెట్టి నీళ్లు కొనుగోలు చేస్తున్నారని అన్నారు ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు స్పందించి తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు షబీర్ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

యూరియా దోపిడీ అరికట్టాలి: సీపీఐ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: రాష్ట్రంలో యూరియా కొరత తీర్చాలని, ఎరువుల కేటాయింపులో రైతు సేవాకేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అధిక ధరలకు విక్రయించే డీలర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి రవి కుమార్, సహాయ కార్యదర్శి కేశవులు డిమాండ్ చేశారు. సోమవారం పోరుమామిళ్ల మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ పార్టీ నేతలు యూరియా కొరతను అరి కట్టి, రైతులకు అరికట్టాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. యూరియా కొరత తీర్చాలని, ఎరువు.ల కేటాయింపులో రైతు సేవాకేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అధిక ధరలకు విక్రయించే డీలర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు పీరయ్య, శ్రీనివాసులు, చెన్నయ్య, రంగాచారి, గురమ్మ, జ్యోతి, ఆదేమ్మ, విశ్వాసమ్మ, షాహిదా తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ సేవలు వినియోగించుకోండి

విశాలాంధ్ర-వేంపల్లి: ఫిజియోథెరపీ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో 1 వెంకటరామి రెడ్డి, ఎంఈవో 2 స్టాలిన్ ఐజాక్‌లు తెలిపారు. స్థానిక భవిత కేంద్రంలో సోమవారం ఫిజియోథెరపీడేను ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఫిజియోథెరపీ సేవలు వేంపల్లి మండలం భవిత కేంద్రంలో చక్కగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతి సోమవారం ఫిజియోథెరపీ భవిత సెంటర్‌లో డాక్టర్ ఆనంద నిర్వహిస్తున్నట్లు తల్లితండ్రులు తప్పకుండా వీరి సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. పిల్లలో చక్కనీ మార్పు ఉన్నట్లు తెలిపారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా డాక్టర్ ఆనంద ఫిజియోథెరపిస్ట్ ను సన్మానించారు. హైదరాబాద్‌లో ఉన్నటువంటి మూలి వెంకటరెడ్డి, మూలి నాగమల్లీశ్వరి దంపతులు, భవిత స్కూల్ ఆయా సుజాత కూతురు మాధవి నర్సింగ్ చదువుకోసం పదివేల రూపాయలు స్పాన్సర్ చేశారు. కార్యక్రమంలో మెయిన్ స్కూల్ సులోచన మేడమ్, ఐఈఆర్‌టిలు యశోద, సుజాత, సిఆర్‌పి నాగరాణి, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు అవకాశాలు కల్పించాలి

- పోతుగుంట రమేష్‌నాయుడు

విశాలాంధ్ర-రాజంపేట: రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో 20సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ కు చేనేత కార్మికుల వర్క్ షెడ్లకు, మునక ప్రాంతం నుంచి వచ్చిన బోయినపల్లి మాధవరం 1, 2 ఉప్పరపల్లిలో నివసిస్తున్న వారికి ఆనాడు ఎన్డీఏ ప్రభుత్వం పట్టాలిచ్చిందని వారికి రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఎన్డీఏ ప్రభుత్వం అవకాశం కల్పించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ. పాపయ్య విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, కూటమి నాయకులు మండపల్లి శ్రీనివాసులు, ఉద్దండం సుబ్రహ్మణ్యం, బిజెపి పట్టణ అధ్యక్షులు వివి రమణ మాజీ పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకట సుబ్బయ్య నాయుడు, బిజెపి సీనియర్ నాయకులు హిమగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన ఏడీ

విశాలాంధ్ర-పెద్దమండ్యం: మండలంలో కలిచెర్ల పంచాయతీ సబ్ స్టేషన్‌లో రైతులకు మెరుగైన విద్యుత్ పగులు ఇవ్వాలని ప్రభుత్వం ఎంతో చొరవతో నూతన5ఎం ఏవీ ట్రాన్స్ఫార్మర్‌ను ప్రారంభించామని ఏడీ సురేంద్రనాయక్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని నిరంతరాయంగా విద్యుత్ పంపిణీ చేసేందుకు వీలు కలిగే విధంగా అధిక లోడ్‌ను తట్టుకునేలా సోమవారం ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీ సురేంద్ర నాయక్‌తో పాటు డిఈ గంగాధర్, ఏఈ రామమూర్తి నాయక్, కలిచెర్ల లైన్‌మెన్ వేణు గోపాల్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

యూరియా అధికంగా వాడితే అనర్థాలు

- డ్వామా పీడీ వెంకతరత్నం

విశాలాంధ్ర-గాలివీడు: యూరియా అధికంగా వినియోగిస్తే అనర్థాలు తప్పవని డ్వామా పీడీ వెంకతరత్నం రైతులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం తాసిల్దార్ భాగ్యలతతో కలసి గాలివీడు మండలంలో యూరియా వాడకం వలన కలిగే నష్టాలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యూరియా అధిక మోతాదులో వాడితే చీడపీడల ఉధృతి పెరగడం, భూసారం క్రమంగా తగ్గడం, అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రమౌళీశ్వర్, ఎంఏఓ,వీఏఓలు పాల్గొన్నారు.

సిద్ధవటం మండలానికి యూరియా మంజూరు

విశాలాంధ్ర-సిద్ధవటం: సిద్ధవటం మండలానికి యూరియా మంజూరు అయినదని మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ సిద్ధవటం మండలానికి 20మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని జ్యోతి రైతు సేవ కేంద్రానికి 6,975 మెట్రిక్ టన్నులు, వంతాటిపల్లి రైతు సేవ కేంద్రానికి 6,975 మెట్రిక్ టన్నులు మాచుపల్లి రైతు సేవ కేంద్రానికి 6,975 మెట్రిక్ టన్నుల యూరియా ఆయా రైతు సేవ కేంద్ర పరిధిలో అందుబాటులో ఉందని రైతులు రైతు కు సంబంధించిన భూమి పత్రాలు తీసుకొని రైతు సేవా కేంద్రానికి వెళ్లి యూరియా తీసుకోవాలని రైతులకు తెలిపారు రైతులకు యూరియా కొరత లేకుండా అందజేస్తున్నామని రైతులకు యూరియా కావాల్సినవారు సంప్రదించాలని వ్యవసాయశాఖ అధికారి రమేష్‌రెడ్డి తెలిపారు.

రైతులకు సకాలంలోయూరియా అందించాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: రాష్ట్రంలో యూరియా కొరత తీర్చాలని, ఎరువుల కేటాయింపులో రైతు సేవాకేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అధికధరలకు విక్రయించే డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీపీఐ బి.కోడూరు మండల కార్యదర్శి యరబల్లి ప్రసాద్ రావు డిమాండ్ చేశారు. భారత కమ్యూని స్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం బి.కోడూరు మండల సమితి ఆధ్వర్యంలో బి.కోడూరు మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందించారు. నాయకులు సనమాల, ఆనంద్, సీపీఐ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నదాత పోరును విజయవంతం చేయండి

విశాలాంధ్ర-నందలూరు: రాయచోటి పట్టణం లోని కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించే అన్నదాత పోరును విజయవంతం చేయాలని మండల కన్వీనర్ సిద్ధవరం గోపిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో అన్నదాత పోరు పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు గొబ్బిళ్ళ త్రినాథ్, నడివిడి సుధాకర్, గుండు మల్లికార్జున రెడ్డి, పల్లె గ్రీష్మంత్ రెడ్డి, ముమ్మడిశెట్టి సుధ, ఉప సర్పంచ్ ఇబ్బు, ఆనాల మధు యాదవ్, గోల్డ్ మస్తాన్, షేక్ రఫీ, విజయుడు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

చీనీ రైతుల ఆందోళన

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ వద్ద సోమవారం చీనీ రైతులు ఆందోళనకు దిగారు. గిట్టుబాటు ధర కల్పించలేదంటూ వారు ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ వ్యాపారస్తులు కుమ్మక్కు కావడంతో రైతులు నిండా మునిగారని ఆవేదన వ్యక్తంచేశారు. గత ప్రభుత్వంలో చీనీ మార్కెట్ యార్డును ఏర్పాటు చేశారని, గత ప్రభుత్వంలో తోటల వద్దకు వచ్చి కొనుగోలు చేసేవారన్నారు. ఇప్పుడు యార్డులో దళారీ వ్యవస్థ నడుస్తోందని దీని వల్ల చీనీ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు వాపోయారు. గిట్టుబాటు ధర కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

వేంపల్లెను మరో తురకపాలెం చేయెద్దు

- ప్రభుత్వానికి తులసిరెడ్డి విజ్ఞప్తి

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి పంచాయతీని మరో తురక పాలెం చేయవద్దని రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ ఎన్.తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వేంపల్లి పంచాయతీ దుస్థితికి నిరసనగా కాంగ్రెస్ నాయకులు సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. తులసి రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి స్వచ్ఛభారత్ అని, ముఖ్యమంత్రి స్వచ్ఛంద్రప్రదేశ్, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్, స్వర్ణాంధ్రప్రదేశ్, వికసిత ఆంధ్రప్రదేశ్ అని పదేపదే చెప్తుంటారని కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయని ధ్వజమెత్తారు. రాష్ట్రం మురికి ఆంధ్రప్రదేశ్గా, అనారోగ్యాంధ్రప్రదేశ్గా తయారైందని ఆయన అన్నారు. నిరసన కార్యక్రమంలో నియోజకవర్గపు సమన్వయకర్త ధ్రువకుమార్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ, నాయకులు రామాంజనేయరెడ్డి, వెంకటేశు, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు, బద్రీనాథ్, వేమయ్య, రవి, వినయ్, రాఘవయ్య పాల్గొన్నారు.

52 మందికి కంటి పరీక్షలు

విశాలాంధ్ర-తొండూరు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం కడప పుష్పగిరి కంటి ఆసుపత్రి వారు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 52 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 12మందికి ఉచిత కంటి అద్దాలు, 15 మందికి కంటి శుక్లాలుగా గుర్తించి ఉచిత ఆపరేషన్ కొరకు వారి వాహనంలో తీసుకువెళ్లారు. కొంతమంది తర్వాత ఆపరేషన్ చేసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి కంటి వైద్యులు, కంటి వైద్య సహాయకులు, సమన్వయకర్త రాజశేఖర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఆరిఫుల్లా, డాక్టర్ రేష్మా తదితరులు పాల్గొన్నారు.

పోటాపోటీగా గణేష్ లడ్డూ వేలం పాట

విశాలాంధ్ర-వాల్మీకిపురం :మండలంలోని అయ్యవారిపల్లెలో ఇటీవల వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టించారు. నవరాత్రుల పూజలను గ్రామస్థులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అనంతరం ఆదివారం ఉదయం లడ్డు వేలం పాటను నిర్వహించారు. చిన్న గ్రామమైన అయ్యవారిపల్లెలో దాదాపు 20 నుంచి 30 మంది యువకులు లడ్డును కైవసం చేసుకోవాలని పోటా పోటిగా వేలం పాటలు నిర్వహించారు. చివరకు గ్రామంలోని రైతు కుటుంబానికి చెందిన వీరంరెడ్డి గారి సౌజన్య కుమార్రెడ్డి తీవ్ర పోటీని ఎదుర్కొని గణేష్ లడ్డును రూ.2 లక్షలకు కైవసం చేసుకున్నాడు. అనంతరం తన తల్లి ప్రమీళమ్మ చేతులమీదుగా లడ్డును అందుకున్నారు. అనంతరం గ్రామస్థులంతా కలిసికట్టుగా ఆదివారం సాయంత్రం గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు దామోదరరెడ్డి, మాజీ సర్పంచి సావిత్రి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏటి గంగమ్మ గుడి నిర్మాణానికి రూ.10 లక్షల విరాళం

విశాలాంధ్ర-చెన్నూరు : చెన్నూరు వనం వీధిలో నూతనంగా నిర్మిస్తున్న ఏటి గంగమ్మ గుడి నిర్మాణానికి మండల టిడిపి యువనేత గుగ్గిళ్ళ చాణుక్య రూ.10 లక్షలు విరాళం అందించారు.తన కుమారుడు గుగ్గిళ్ళ మోక్ష నందన్ పుట్టినరోజు సందర్భంగ పెన్నా నది తీరంలో నిర్మాణంలో ఉన్న ఏటి గంగమ్మ గుడి ఆవరణంలో రజక సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుగ్గిల చాణిక్య మాట్లాడుతూ రజక సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఏటి గంగమ్మ గుడి నిర్మాణం పూర్తయ్యేందుకు గాను వారికి రూ.10 లక్షల విరాళాన్ని చెక్కు రూపంలో అందజేశారని వివరించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు యువ నాయకులు రజక సంఘం సభ్యులు,ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు సూర్యం, సుబ్బయ్య, సురేష్,బాల అంకాలు పాల్గొన్నారు.

పాఠశాలకు ఇన్వర్టర్ అందజేత..



విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక ముద్దునూరు రోడ్డులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1993-94 విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యను అభ్యసించిన (పూర్వపు విద్యార్థులు) విద్యార్థులు సోమవారం ఇన్వర్టర్ పరికరాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.రామాం జనేయ రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు తుపాకుల చంద్రబాబు రెడ్డి కూడా పాల్గొన్నారు.

అదనపు భార మెలా.. అవకాశం ఉండగా..!

విద్యుత్‌లోడు
క్రమబద్ధీకరణకు గడువు పెంపు..
డిసెంబర్ 31 వరకు అవకాశం..
డిఈఈ కిరణ్ కుమార్

విశాలాంధ్ర- యర్రగుంట్ల : పరిమితికి మించి విద్యుత్ అదనంగా వాడుతూ అపరాధ రుసుము చెల్లిస్తున్న వినియోగదారులకు విద్యుత్‌శాఖ మరో అవకాశం ఇచ్చింది. విద్యుత్ శాఖ ఎర్రగుంట్ల సబ్ డివిజన్ పరిధిలోని ఎర్రగుంట్ల, వీరపునాయుని పల్లి, కమలాపురం మండలాల వ్యాప్తంగా సుమారు 520 సర్వీసులకు గాను దాదాపు రూ.23 లక్షల మేర రుసుము చెల్లించి ఇప్పటికే క్రమబద్ధీకరించుకున్నారు. అదనపు లోడు క్రమబద్ధీకరణకు గతంలో జూన్ 30 వరకు మాత్రమే గడువు ఇవ్వగా తాజాగా డిసెంబర్ 31వ తేదీ వరకు పొడిగిస్తూ విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

పెరిగిన వినియోగం :గతంలో ఇళ్లలో ఎలక్ట్రానిక్ పరికరాలు వినియోగం తక్కువగా ఉండేది. దానికి అనుగుణంగానే అప్పట్లో విద్యుత్ కనెక్షన్లు ఇచ్చి మీటర్లు మంజూరు చేసేవారు. గత కొన్ని ఏళ్లుగా ఏసీలు, టీవీలు, గీజర్లు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మిషన్లు వంటి పరికరాల వాడకం పెరుగుతూ వస్తోంది. ఎవరు ఎంత విద్యుత్ వినియోగిస్తున్నారో ఆ శాఖ వద్ద సరైన సమాచారం లేక తగిన విధంగా నియంత్రికలు ఏర్పాటు చేయలేకపోతున్నారు. దీంతో తరచూ సరఫరాలో, హైవోల్టేజీ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. దీనికి తోడు అధికారులు తనిఖీలు చేసే సమయంలో అదనపులోడు వాడుతున్న వారికి అపరాధ రుసుము విధిస్తున్నారు. ఈ సమస్య లను అధిగమించి ప్రజలకు నాణ్యమైన, అవాంతరాలు లేని, సరిపడినంత విద్యుత్తును అందించ డానికి అధికారులు చర్యలు చేపడుతున్నారు.. సద్వినియోగం చేసుకోవాలి. అదనపులోడు క్రమ బద్ధీకరించుకునే అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ కుమార్ కోరారు. దీనివల్ల అపరాధ రుసుం భారం తప్పడంతోపాటు నాణ్యమైన విద్యుత్ సరఫరాకు అవకాశం ఉంటుందని తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో మరో రూ. 26 లక్షల మేర చెల్లించి తమ సర్వీసులు 678 క్రమబద్ధీకరించుకొనేందుకు వినియోగదారులు సిద్ధంగా ఉన్నట్లు కిరణ్ కుమార్ వివరించారు.

వేంపల్లి పంచాయతీ కార్మికులు కలెక్టరేట్ ఎదుట ఆందోళన

విశాలాంధ్ర-కడప రూరల్ : ప్రజా సంరక్షణకు పాటుపడుతున్న వేంపల్లి గ్రామపంచాయతీ కార్మికులు 15 నెలల పిఎఫ్ 5,6 నెలల వేతనాలు ఇవ్వలేదని గత ఐదు రోజులుగా విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్న పరిష్కరించాల్సిన పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగ సుబ్బారెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి బాదుల్లా ఆరోపించారు. సోమవారం కడప కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా నిత్యం పారిశుధ్య సేవలు అందిస్తున్న కార్మికులు తాగునీటి సరఫరాలో పనిచేస్తున్న సిబ్బందికి సకాలంలో వేతనాలు అందక గత ఐదు రోజులుగా విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ చేకూరి శ్రీధర్ బాబుకు వినతి పత్రం సమర్పించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు పి సుబ్బరాయుడు యు.మద్దిలేటి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గున్నా గోవిందు తారక రామారావు నరసింహులు వెంకటాద్రి పాల్గొన్నారు.

రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలి

విశాలాంధ్ర-జమ్మలమడుగు : రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఎరువుల కొరత లేకుండా అధికార యంత్రాంగం ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ప్రసాద్ అన్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి అనంతరం తాసిల్దార్ శ్రీనివాసుల రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరత తీర్చాలని, ఎరువుల కేటాయింపుల రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అధిక ధరలకు విక్రయించే డీలర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు.ఒక బస్తా యూరి యా రూ. 266కు అమ్మాల్సి ఉండగా బ్లాక్ మార్కెట్లో రూ. 300 నుంచి 400 వరకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. కేసీ కెనాల్, మైలవరం ఆయకట్టు, పెన్నా, చిత్రావతి, పాపాగ్ని, కుందు, సగిలేరు పరివాహక ప్రాంతాలు వరి సాగు చేసే ప్రాంతాలు. పోతే ఒక ఆధార్ కార్డుకు ఒక యూరియా బస్తా మాత్రమే రైతులు వాపోతున్నారు. ఈ కార్య క్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రాంప్రసాద్ సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ నాగేంద్ర సంతోష్ ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

సుజాతకు స్పెయిన్ దేశం ఆహ్వానం

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం లలితకళా విభాగం రీసెర్చ్ స్కాలర్ ఈ. సుజాతకు 2026 మే మాసంలో స్పెయిన్‌లో జరగనున్న అంతరాతీయ సెమినార్‌కు ఆహ్వానం అందింది. సదస్సు నిర్వాహకులు ఫెర్నాండెజ్ ఈ మెయిల్ ద్వారా ఆమెను ఆహ్వానించారు. ఈ పర్యటనకు అయ్యే ప్రయాణ, వసతి, వీసా ఖర్చులు నిర్వాహకులు భరిస్తారని తెలిపారు. ప్రస్తుతం సుజాత, లలిత కళాశాఖ విభాగాధిపతి డాక్టర్ కోట మృత్యుంజయరావు మార్గదర్శకత్వంలో "విజయనగర పెయింటింగ్స్" మీద పరిశోధన చేస్తున్నారు. పరిశోధనలో భాగంగా "తిరుపరట్టికుండ్రం ఆలయంలోని జైన్ కుడ్య చిత్రాలపై రీసెర్చ్ గైడ్‌తో సంయుక్తంగా ప్రచురించిన పేపర్ ఆధారంగా నిర్వాహకులు సుజాతని ఆ సదస్సులో ప్రారంభ సమావేశంలో ప్రసంగించవలసిందిగా ఆహ్వానించారని డాక్టర్ కోట మృత్యునజయ రావు తెలిపారు. సుజాత ఎంపిక పట్ల యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ టీ.శ్రీనివాస్, రిజిస్ట్రార్ ఆచార్య పుత్తా పద్మ. అధ్యాపకులు సి. హెచ్. వెంకటేష్, బి.చినరాయుడు, బి. ఈరప్ప, చంటి సూరి, ఎం.వాసవి హర్షం వ్యక్తం చేశారు.

శివాలయంలో గ్రహణ నివారణ పూజలు

విశాలాంధ్ర- పెద్దతిప్పసముద్రం: ఆదివారం రాత్రి చంద్రగ్రహణం సందర్భంగా సోమవారం విరూపాక్షేశ్వర స్వామి ఆలయంలో సనగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో గ్రహ నివారణ పూజలు జరిగాయి. ఈ సందర్భంగా శివలింగంకు పంచామృతాభిషేకం రుద్రాభిషేకం రుద్ర హెూమం పూర్ణాహుతి భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పీలేరు ప్రాంతీయ ఆసుపత్రికి కొత్త 108 అంబులెన్స్

విశాలాంధ్ర-పీలేరు:అన్నమయ్య జిల్లాలో పీలేరు, మొలకల చెరువు, మదనపల్లి, రాయచోటి, రాజంపేట కేంద్రాలకు కొత్తగా ఐదు అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అంబు లెన్స్‌లు కేటాయిం చబడ్డాయి. ఈ కార్యక్రమంలో భాగంగా పీలేరు ప్రాంతీయ ఆసుపత్రికి ఒక ఆధునిక 108 అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ వచ్చింది. ఈ అంబులెన్స్ ద్వారా పీలేరు పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సహాయం అందుబాటులోకి రానుంది.జిల్లా 108 అంబులెన్స్‌ల మేనేజర్ సుబ్రమణ్యం పీలేరు ఆసుపత్రి ప్రాంగణంలో పచ్చజెండా ఊపి ఈ వాహనాన్ని ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తీవ్రమైన ప్రమాదాలు, గుండెపోటు, స్ట్రోక్, ప్రమాదకర గాయాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో ఈ అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ ప్రాణరక్షకంగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ సుపర్వైజర్ మనోజ్ కుమార్ రెడ్డి, ఉద్యోగులు దామోదరం పైలెట్ అశోక్ కుమార్,ఈయంటీ రహంతుల్లా, ఉమశ్రీ, మచ్చగంటి శ్రీనివాసులు , దేవేంద్ర, సతీష్, చంద్రమౌళి పాల్గొన్నారు,

ఎంపీ.మిద్దున్ రెడ్డిని కలసిన వైసీపీవైసీపీ యూత్ నేతలు

విశాలాంధ్ర-పీలేరు: రాజంపేట ఎంపీ. పెద్దిరెడ్డి వెంకట మిద్దున్ రెడ్డిని హైదరాబాద్ లోని అయన స్వగృహంలో వైస్సార్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధికార ప్రతినిథి సుంకర చక్ర ధట్ (చక్రి), అన్నమయ్య జిల్లావైసీపీ యూత్ వైస్ ప్రెసిడెంట్ పెద్దిరెడ్డి ద్వారకానాధ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షతోనే అక్రమ కేసులు బనాయించారన్నారు. రాష్టంలో పెద్దిరెడ్డి కుటుంబానికి ఉన్న ఆదరణ, మంచితనం ఓర్వలేక, రాజకీయంగాతట్టుకోలేక అక్రమ కేసులు పెట్టడం జరిగిందని తెలిపారు.. ఎన్ని కేసులు పెట్టిన కడిగిన ఆణిముత్యంలా బయటకు రావడం తత్యమని పేర్కొన్నారు. స్పందించిన ఎంపీ.మిద్దున్ రెడ్డి అందరిని ఆప్యాయంగా ప్రతి ఒక్కరినిపలకరిస్తూ అక్రమంగా పెట్టిన కేసులు ఎంతో కాలం నిలవవు అని, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు ధైర్యంగా ఉండాలనివైసీపీ పార్టీని బలోపేతం చేయాలనితెలిపారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

విశాలాంధ్ర- పెద్ద తిప్ప సముద్రం: పిటీఎం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీత గుడ్డంపల్లి పాఠశాల ఉపాధ్యాయుడు ఎం ఎం .ఆంజనేయులు ఎంఈఓ నారాయణ, గౌస్ పీర్ ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయ ఉపాధ్యాయుని లకు సన్మానం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.

పులివెందులలో దళారుల సిండికేట్ అరికట్టాలి

- చీని రైతులను ఆదుకోవాలి
- కనీస మద్దతు ధర కూడా పెట్టడం లేదని వాపోతున్న రైతులు
- కరువైన అధికారుల పర్యవేక్షణ
- ఆత్మహత్యలే శరణ్యం అంటున్న రైతాంగం
- రైతుల నిరసనకు సిపిఐ పులివెందుల ఏరియానేతల మద్దతు

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న చీనీ కాయల మండీని సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు ఏరియా నాయకులతో కలిసి సందర్శించారు ఉదయం నుంచి కొనుగోలు ఆపేసి నిరసన తెలియజేస్తున్న రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ వేలంపాట నిర్వహిస్తున్న వ్యాపారస్తులు బయటనుంచి ఢిల్లీ కలకత్తా ప్రాంతాలకు ఎగుమతి చేసే దళారులను వేలంపాట ఎవరిని వెయ్యకుండా అడ్డుకుంటున్నారని వ్యాపారస్తులంతా సిండికేట్ గా మారి రైతులకు నష్టం చేకూరుస్తున్నారని మార్కెట్ మొదలైనప్పుడు సూటు లేదు గేటు లేదని ప్రచారం చేసి ఇప్పుడు 8 శాతం కమిషన్ ను రైతుల నుంచి వసూలు చేస్తున్నారని, దీని ద్వారా రైతులను దోచుకుంటున్నారని అదేవిధంగా అధికారుల పర్యవేక్షణ ఏమాత్రం లేకుండా వేలంపాట నిర్వహిస్తూ దళారులే సిండికేట్ అయి రైతులను నష్టపరుస్తున్నారని గతంలో అధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లినప్పటికీ అధికారులు నిమ్మకు నిరుత్తినట్టు వ్యవహరిస్తూ చోద్యం చూస్తున్నారని తెలియజేశారు అంతేగాక నాయకులు సైతం దళారులకే అనుకూలంగా వ్యవహరిస్తుండడాన్ని రైతులకు తీవ్రంగా తప్పుపడుతున్నారు అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో జరగాల్సిన వేలంపాట వ్యాపారస్తుల నిర్వహిస్తున్నారని దీని ద్వారా రైతులు చాలా నష్టపోతున్నారని దళారీ వ్యవస్థను రద్దుచేసి తక్షణమే మార్కెట్ కమిటీ అధికారుల ఆధ్వర్యంలోనే కొనుగోలు చేయాలని, జిల్లా కలెక్టర్, జోక్యం చేసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు అలా లేని పక్షంలో రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బుర్రి ఈశ్వరయ్య, సింహాద్రిపురం మండల కార్యదర్శి అమీర్ భాష, మస్తాన్, ఈశ్వరయ్య, ముని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలపై వైకాపా రాజీలేని పోరాటం

విశాలాంధ్ర-వాల్మీకిపురం : రైతు సమస్యలపై వైకాపా రాజీలేని పోరాటం చేస్తుందని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం స్థానికంగా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యకర్తలను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే మట్లాడుతూ వైకాపా రైతుల పక్షాన నిలబడుతుందని, రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతుందన్నారు. అంతకు మునుపు వైకాపాన నాయకులతో కలిసి రైతుపోరుబాట గోడపత్రికలను మాజీ ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి కేశవరెడ్డి, వైకాపా నాయకులు నీళ్లభాస్కర్, శ్రీధర్ రాయల్, ఆనంద్, బాక శంకర,రామకృష్ణారెడ్డి, మధనారెడ్డి, చలపతి, రఘు, సైపుల్లా, చికెన్ మస్తాన్, రవి తదితరులు పాల్గొన్నారు.

వెంకటరామిరెడ్డికి అభినందనల వెల్లువ

విశాలాంధ్ర-పులివెందుల:పులివెందుల పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు మద్దూరు వెంకటరారెడ్డికి అభినందనలు వెల్లువయ్యాయి. ఆయన విశిష్ట సేవలకు గుర్తింపుగా ప్రజా సంకల్ప వేదిక అధ్యంలో రాష్ట్ర హైకోర్టు న్యాయవాది రంగసాయి రెడ్డి చేతుల మీదుగా కడపలో ఆదివారం సేవారత్న అవార్డు అందుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో మీడియా ఇన్‌చార్జి బాలకృష్ణారెడ్డి (సింహాద్రిపుం) సోమవారం బ్రాహ్మణపల్లెలోని ఆయన స్వగృహంలో వెంకటరామిరెడ్డిని సత్కరించారు. భవిష్యత్‌లో ఆయన మరిన్ని పదవులు అలంకరించాలని బాలకృష్ణారెడ్డి ఆకాంక్షించారు.

అర్హులైన ప్రతి రైతుకు బిందు సేద్యం పరికరాలు

విశాలాంధ్ర-తొండూరు: వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తొండూరు ఆర్బికే కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేష్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతుకు తప్పక బిందు సేద్యం పరికరాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 10 ఎకరాలు ఉన్న రైతులకు 90 శాతం. 5 ఎకరాలు ఉన్న ఎస్సీ, ఎస్‌టి రైతులకు 100 శాతం సబ్సిడీ ఉంటుందని ఆయన తెలిపారు. సింక్లర్ పైపులు 50 శాతం సబ్సిడీ ఉంటుందని వివరించారు. కట్టుదిట్టమైన పద్ధతి ప్రకారంగా అమలు జరుగుతుందని, రైతుకు అవసరం ఉన్నచోటే భూమిలోనే ముందుగా సర్వే నిర్వహించి, అక్కడికక్కడే బిందు సేద్య పరికరాలను పరుచుకోవాలని సూచించారు. అలా చేయని పక్షంలో రైతులకు, సంబంధిత కంపెనీ డీలర్లకు కూడా భారీ జరిమానాలు తప్పవని హెచ్చరించారు. బిందు సేద్యం పద్ధతి ద్వారా నీటి ఆదా, మంచి దిగుబడులు, తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు సాధ్యమవుతాయని ఆయన వివరించారు. రైతులకు మెరుగైన దిగుబడులు రావాలంటే నాణ్యమైన విత్తనాల వినియోగం, సమయానికి ఎరువుల వాడకం, సేంద్రియ ఎరువుల ప్రాధాన్యత, పంట రక్షణ చర్యలపై అవగాహన కల్పించాలన్నారు.

సింహాద్రిపురం మండలంలో రైతుబంధు సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర-సింహాద్రిపురం :సింహాద్రిపురం మండలంలోని ఆర్ఎస్కే (రైతు భరోసా కేంద్రం) నందు వివిధ గ్రామాలకు చెందిన రైతుబంధు సిబ్బందికి సోమవారం నాడు శిక్షణా మరియు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కే. రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యం వహించారు. మండలంలో క్రాప్ బుకింగ్ తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. యూరియా ఎక్కడ అవసరం ఉంటే అక్కడ తక్షణమే ఇండెంట్ చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని ఆర్ఎస్కే సిబ్బందికి సూచించారు. ఇప్పటి వరకు మండలానికి 2008 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, వాటిని ఆర్ఎస్కే సిబ్బంది మరియు ప్రైవేట్ డీలర్ల ద్వారా రైతులకు పంపిణీ చేసినట్టు తెలిపారు. సోమవారం గ్రోమోర్ సెంటర్‌కు 12 మెట్రిక్ టన్నుల యూరియా చేరిందని, అది కూడా తక్షణమే రైతులకు సరఫరా చేయనున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రం సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి, వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ముద్దనూరు వ్యవసాయ సాంకేతిక అధికారి మధుసూదన్ రెడ్డి, మండల వ్యవసాయాధికారి కళ్యాణ్ కుమార్, బీటీఎం రవికుమార్ రెడ్డి, పాల్గొన్నారు.

అక్షరాస్యతతోనే దేశాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-కలసపాడు: అక్షరాస్యతతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, ఎంఈఓలు ప్రేమసాగర్, మస్తాన్‌లు పేర్కొన్నారు. సోమవారం దూలంవారిపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడారు. పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. తెల్లపాడు హెచ్ఎం ప్రసాదరెడ్డి, ఎస్టియు మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటరెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

ఎరువుల సరఫరాలో ప్రభుత్వం విఫలం

- వైసిపి మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: ఎరువుల సరఫరాలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, అన్నదాతలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వ చర్యలు శూన్యమని పులివెందుల మున్సిపల్ వైసిపి ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఎరువుల బ్లాక్ మార్కెటును నిరసిస్తూ అన్నదాతకు అండగా నిలిచేందుకు వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి పిలుపు మేరకు వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, పులివెందుల మున్సిపాలిటీ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి, తొండూరు మండల ఇంచార్జ్ వై ఎస్ మదన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరుకు మద్దతు ప్రకటించారు. పాత ఎమ్మెల్యే ఆఫీస్ వద్దనుండి 8.30 గంటలకు నిర్వహించే ర్యాలీలో అన్నదాతలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఎరువుల కొరతతో రైతులు వరి, ఇతర పంటలు పండించకుండా పాడి పరిశ్రమపై దృష్టి సాధిస్తున్నారని, ఎరువుల బ్లాక్ మార్కెట్ను నియంత్రించి, ఎరువులను పక్కదారి పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పార్టీ శ్రేణులు తరలిరావాలని వైయస్ మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఇమామ్ మౌజంలకు వేతనాలు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్రవ్యాప్తంగా ఇమామ్, మౌజామ్ లకు పెండింగ్ లోని వేతనాలను వెంటనే చెల్లించాలని అన్నమయ్య జిల్లా మదనపల్లె ఇన్చార్జి నిసార్ అహ్మద్, జిల్లా వైఎస్సార్సీపీ మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ లు డిమాండ్ చేశారు. వైఎస్సార్ సీపీ అధ్యక్షులు మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి, మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఖాదర్ భాష, హఫీజ్ ఖాన్ ల ఆదేశాలు మేరకు సోమవారం అన్నమయ్యజిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మదనపల్లెకు చెందిన యునుస్, రహ్మతుల్లా, షఫీ భాయ్, జాబీవుల్లా, యాసిన్, తాజ్ భాయ్, సాదిక్ రాయచోటి మైనార్టీ నాయకులు నవరంగ్ నిసార్, అన్నాసలీం, కొత్తపల్లి ఇంతియాజ్, బేపారి జాబీవుల్లా ఖాన్, బేపారి అసద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతానికి ఛైర్మన్ కెకె దిశానిర్దేశం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఈ నెల 10 న బుధవారం అనంతపురంలో జరిగే సూపర్ సిక్స్, సూపర్ హిట్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఖాది గ్రామీణ పరిశ్రమల శాఖ ఛైర్మన్, కదిరి నియోజకవర్గ పరిశీలకులు కస్తూరి కోటేశ్వరచౌదరి (కెకె), ఉమ్మడి కడప జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) ఛైర్మెన్ యర్రగుండ్ల జయప్రకాష్ దిశానిర్దేశం చేశారు.సోమవారం కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ అద్వర్యంలో జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతూ శాసనసభ్యులు, జెడ్పిటిసి లు, సర్పంచులు, ఎంపిటిసిలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, క్లస్టర్ ఇంఛార్జిలు,వార్డు మెంబర్‌లు తదితరులు బహిరంగ సభను ఓ ఛాలెంజ్‌గా తీసుకుని జనసమీకరణ చేసి తమ సత్తా చాటాలన్నారు.

బిరిబిరా కృష్ణమ్మ.. పరిశీలించిన బిటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: కృష్ణమ్మ బిరబిరా పరుగులిడుతోంది. ఎప్పుడెప్పుడు ఎర్రబల్లె చెరువు చేరుదామా అన్న రీతిలో వేగం పెంచింది. ప్రస్తుతం చెరువు సమీపంలోని మోట్నూతలపల్లి గ్రామం చేరింది. రేపోమాపో ఎర్రబల్లె చెరువుకు చేరే అవకాశం ఉన్నట్లు టిడిపి నాయకులు అంచనా వేశారు. ఏది ఏమైతేనేమి ఎర్రబల్లె చెరువుకు కృష్ణాజలాలు చేరుతున్నాయి. ఈ నీటి ప్రవాహాన్ని సోమవారం టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ 'కృష్ణాజలాలు చేరడం పులివెందుల ప్రజలకు, ముఖ్యంగా రైతులకు ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. చెరువులు నిండితే సాగునీటి సమస్యలు తగ్గుతగ్గి క్రమేణా భూగర్భజలాలు పెరుగుతాయన్నారు. గ్రామాలకు తాగునీటి భరోసా లభిస్తుంది. ప్రతి బిందువూ రైతుకు చేరేలా కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు ఆయన వెల్లడించారు.

యూరియాపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు: ఏడీఏ

విశాలాంధ్ర-లింగాల: యూరియాపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పులివెందుల వ్యవసాయ డివిజినల్ ఏడీఏ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. యూరియా వినియోగంపైన ప్రత్యేకంగా లింగాల మండలంలోని ఇప్పట్ల రైతు సేవ కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి రమేష్ ఆధ్వర్యంలో రైతులతో సమావేశమై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగాల మండలానికి 33.50 మెట్రిక్ టన్నుల యూరియా చేరిందని, అవసరమైన రైతులకు వారు వేసిన విస్తీర్ణం ఆధారంగా రైతు సేవ కేంద్రం ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకు యూరియా అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. అదేవిధంగా స్థానిక రైతులకు కావలసిన యూరియా పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది ప్రసన్న టెక్నికల్ వ్యవ సాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి స్థానిక సర్పంచ్ వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్య సయిజిల్లా బీసీ జిల్లా కమిటీఇన్చార్జిగా సమ్మెట బసవరాజ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: వైయస్సార్ సిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న కడప జిల్లాకు చెందిన సమ్మెట బసవరాజు ను. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిఆదేశాల మేరకు, సత్య సాయి జిల్లా బీసీ సెల్ జిల్లా కమిటీ ఇన్చార్జిగా ఆదేశాలందాయి. ఈ సందర్భంగా సమ్మెట బసవరాజు మాట్లాడుతూ వైసిపి పార్టీలో మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి పార్టీని నమ్ముకుని పనిచేసిన ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకుని అవకాశం ఉన్నప్పుడు పదవులు ఇవ్వడంలో వెనుకడుపోడని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి గతంలోనే నాకు రాష్ట్ర పదవిని లో అవకాశం కల్పించాలనిగుర్తు చేశారు. నాపై మళ్లీ సత్యసాయి జిల్లా బీసీ సెల్ బాధ్యతలు అప్పగించారని తెలిపారు. పార్టీలో పదవులు పెరిగే కొద్దీ బాధ్యత కూడా పెరుగుతోందని పార్టీ కోసం సైనికుడిలా పనిచేసే కూటమి ప్రభుత్వం బీసీలకు చేస్తున్న అన్యాయాలను ప్రజల ముందు పెట్టేందుకు వెనుకాడపనని తెలిపారు.

సంక్షిప్త వార్తలు

రైతులకు సకాలంలో యూరియా అందించాలి

విశాలాంధ్ర-బద్వేలు: సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం మండల సమితి ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వద్దమాను వీరశేఖర్ పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో యూరియా కొరత తీర్చాలని, ఎరువుల కేటాయింపులో రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అధిక ధరలకు విక్రయించే డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో రూరల్ కార్యదర్శి నాగ దాసరి, ఇమ్మానుయేలు, పొంగూరి నాగరాజు, నాయకులు సుబ్బారెడ్డి, సుధాకర్, బ్రహ్మయ్య, ప్రసాద్, వీరయ్య, హరి, అభిరామ్ రైతులు పాల్గొన్నారు.

ప్రజలకు ఉచిత వైద్యంపై హర్షం

విశాలాంధ్ర-అట్లూరు: కూటమి ప్రభుత్వం ప్రజలకు 25 లక్షల రూపాయలు ఉచిత వైద్యంపై క్యాబినెట్ ఆమోదం పొందడం హర్షించదగ్గ విషయమని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఏటా రూ.25లక్షల ఉచిత వైద్యం అందించే యూనివర్సల్ హెల్త్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం పొందిందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి సత్యకుమార్ యాదవ్‌లకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వీరనాగయ్యకు నివాళి

విశాలాంధ్ర-రామాపురం: చిట్టూరు మాజీ ఎంపీటీసీ సగినల శివశంకర్ తండ్రి సగినాల వీర్రానగయ్య కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతు సగినాల వీరనాగయ్య ఆదివారం తెల్లవారు జామున తిరుపతి ప్రైవేటు ఆసుపత్రిలో మరణించారు.. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే విరానగయ్య మృతికి గల కారణాలు తెలుసుకొని నివాళులు అర్పించారు. వారితో మురళిరెడ్డి, సర్పంచ్ రామాంజనేయులు, ఆదిరెడ్డి, శంభురెడ్డి, హరినాథ్ రెడ్డి, రామచంద్రరెడ్డి,అమర్నాథ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

వితంతు పింఛన్లు మంజూరు చేయండి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: వితంతువుల ఒంటరి మహిళలు వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మహేష్ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాల శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల రంగారెడ్డి లబ్ధిదారులతో కలిసి సోమవారం గ్రీవెన్స్‌లో డిఆర్‌ఓకు దరఖాస్తులు అందజేశారు. లచ్చుమమ్మ, సుబ్బమ్మ, పశుపులేటి సుబ్బమ్మ, చెన్నమ్మ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

దేశంలో యూరియా ఎమర్జెన్సీ విధించాలి

- ఎరువుల కేటాయింపులో సహకార సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలి
- కడప కలెక్టరేట్ వద్ద ఆందోళన
- సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్

విశాలాంధ్ర-కడప రూరల్: దేశంలో యూరియా ఎమర్జెన్సీ విధించాలని, రాష్ట్రంలో యూరియా కొరత తీర్చాలని సిపిఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. ఎరువుల కేటాయింపులో రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ వద్ద ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ఎరువుల సహకార సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్న డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంవి సుబ్బారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి వెంకటరాముడు, శంకర్‌నాయక్, మల్లికార్జున, భాగ్యలక్ష్మి, చంద్రశేఖర్ రెడ్డి, ఈశ్వరయ్య, బషీర్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారాన్ని కృషి

విశాలాంధ్ర-నందలూరు: మండలంలోని సమస్యల పరిష్కార కృషి చేయాలని రాజం పేట టీడీపీ అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్‌మోహన్ రాజుని ఉమ్మడి కడప జిల్లా ప్రోగ్రామ్ కమిటీ మెంబర్, నందలూరు జన సేన నాయకులు గురివిగారి వాసు కోరారు. సోమవారం నందలూరు జనసేన నాయకు లు చమర్తి జగన్మోహన్ రాజుని కలిసి శా లువా కప్పి సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. జనసేన పార్టీ నాయకులు హోటల్ శివ, రామ కృష్ణ , ఈశ్వర్, సొమ్యనాథ స్వామి వారి చిత్రపటాని జగన్ మోహన్ రాజు కి అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కేవిస్ నరసింహ, ప్రవీణ్, అరుణ్ పాండే, శేఖర్, ప్రతాప్, బన్నీ, మనీష్, మోహన్, దినేష్ పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్ అర్జీలకు పరిష్కారం చూపాలి

విశాలాంధ్ర-రాయచోటి: పిజిఆర్ఎస్ అర్జీలకు సకాలంలో, నాణ్యతతో పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ మధుసూదన్ రావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, ఏడి సర్వేయర్ భరత్ కుమార్, జిఎస్డబ్ల్యూ ఎస్ లక్ష్మీపతి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్కు పలు ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

వీరభద్ర స్వామి ఆలయ చైర్మన్గా వీరనారాయణ

విశాలాంధ్ర-మైదుకూరు: చాపాడు మండ లం అల్లాడుపల్లె శ్రీ వీరభద్ర స్వామి ఆలయ చైర్మన్గా పెరుగు వీరనారాయణ యాదవ్ ను నియమిస్తూ ప్రభుత్వ ఎండోమెంట్ శాఖ ధార్మిక పరిషత్ ఉత్తర్వులు దేవస్థానం పాలక మండలి సభ్యులుగా వీరారెడ్డి, పార్వతీ, ఆదిలక్ష్మి, పావని, చెన్నమ్మ, గురమ్మ ,మహేశ్వర్ రెడ్డి, జగన్నాథ రెడ్డి, ఎక్స్ అఫీషియో సభ్యులుగా నరేంద్ర శర్మలను నియమించారు. పెరుగు వీరనారాయణ యాదవ్ అల్లాడుపల్లె వీరభద్రస్వామి దేవస్థానంలో ప్రతి సోమవా రం అన్నదాన కార్యక్రమాన్ని వేలాదిమందికి చేస్తూ వచ్చారు. అదేవిధంగా అల్లాడుపల్లె వీరభద్ర స్వామి దేవస్థానం అభివృద్ధికి దోహదపడ్డారు. నేడు చైర్మన్‌గా ఎన్నిక కావడంతో మరింత విశేష పూజలు ,అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అన్ని విధాల అభివృద్ధి

- పాలకొండ దేవస్థానం చైర్మన్ బుర్రి రెడ్డయ్య యాదవ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అన్ని విధాల అభివృద్ధి దశలో దూసుకెళుతోందని పాలకొండ దేవస్థానం చైర్మన్ బుర్రి రెడ్డయ్య యాదవ్, మిరియాల ఈశ్వరయ్య రాయల్, వినోద్‌రెడ్డిలు అన్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నగరంలోని స్పిరిట్ కళాశాల సమీపంలో పొట్లం పల్లె ఆర్చి వద్ద భారీ కేకును కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్, వైసిపి కంచుకోట ను బద్దలు కొట్టి తెలుగుదేశం పార్టీ జెండాను రెపరెపలాడించిన మా నాయకుడు శ్రీనివాసుల రెడ్డి ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఆయన ఆధ్వర్యంలో మేమందరం పనిచేసి వచ్చే ఎన్నికలలో నగరపాలక సంస్థలో 50కి 50 కార్పొరేటర్ స్థానాలను కైవసం చేసుకునేందుకు ప్రతి ఒక్కరం కష్టపడి తెలుగుదేశం పార్టీ జెండాను రెపరెపలాడిస్తామని తెలిపారు. కడప నగరంలో తనదైన శైలిలో పార్టీని ముందుకు తీసుకు వెళుతున్న నాయకుడు శ్రీనివాసుల రెడ్డి అన్నారు. మా నాయకుడి అడుగుజాడల్లో నడిచి పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరం ఆయన వెంట నడిచి అభివృద్ధి పదం లోకి తీసుకెళ్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక పొట్లం పల్లె నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాహితం కోసం పోరాడే నేత శ్రీనివాసులరెడ్డి: బిటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: టిడిపి పొలిట్ బ్యూ రో సభ్యులు ఆర్ శ్రీనివాసులరెడ్డి ప్రజాహితం కోసం పోరాడే నాయకుడని టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యా యంలో సోమవారం శ్రీనివాసులరెడ్డి జన్మదిన వేడుకలు ఆ పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా నిర్వహించారు. బిటెక్ రవి మాట్లాడుతూ “శ్రీనివాసులరెడ్డి పార్టీ కోసం చేసిన కృషి, నాయకత్వంలో చూపుతున్న అంకితభావం అందరికీ ఆదర్శంకావాలన్నారు. ఆయన ఎల్లప్పుడూ ప్రజల సమస్యల కోసం ముందుండి పోరాడు తారని అలాంటి నాయకుడి జన్మదినాన్ని మనం జరుపుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. సుదీర్ఘాయుష్షుతో, ఆరోగ్యంగా, ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందంజలో ఉండాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తుంగభద్ర ప్రోజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, సింహాద్రిపురం మాజీ జడ్పీటీసి పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పులివెందుల పట్టణ మాజీ టీడీపీ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూదన్ రెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్ ,ఎపి ఎడ్యుకేషన్ వెల్ఫేర్ డైరెక్టర్ అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

నానో ఎరువులతో అధిక దిగుబడులు సాధించవచ్చు -ఏఒ

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: వ్యవసాయానికి నానో యూరియా డిఏపి ఎరువుల వాడకంతో అధిక దిగుబడులు సాధించవచ్చు అని చిట్వేల్ మండల వ్యవసాయ అధికారి సుధాకర్ పేర్కొన్నారు. సోమవారం చిట్వేల్ మండలంలోని తిమ్మాయిగారిపల్లి, కందులవారిపల్లి గ్రామాల లో నానో యూరియా, నానో డిఏపి జీవన ఎరువులు ప్రకృతి వ్యవసాయంలో పిడిఎంఎస్ కిట్స్ పై జరిగిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ పచ్చిరొట్టి ఎరువుల వాడకం, జీవన ఎరువులైన రైజోబియం, అజాల్లా, అజోస్పిరిల్లుమ్ ద్వారా రసాయన ఎరువుల వాడకం తగ్గించవచ్చన్నారు. తహశీల్దార్ స్పందన మాట్లాడుతూ మండలంలో యూరియా కొరత లేదు రైతులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. ఎరువులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలన్నారు. అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంపిడిఓ కె శ్రీనివాసులు, ఉద్యానశాఖ అధికారి లోకేష్, ఏపిసిఎన్ఎఫ్ సిబ్బంది, ఆర్ఎస్ కె సిబ్బంది, గ్రామాల రైతులు తదితరులు అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

ప్రజల వినతులకు స్పందించి తగుచర్యలు తీసుకోవాలి

- కమిషనర్ మనోజ్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి సోమవారం నగర పర్యటనలో భాగంగా నగరంలోని బాలాజీ నగర్, కాగితలపెంట ప్రాంతాల్లోని రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించారు. ముఖ్యంగా చెత్త సేకరించే ఆటోలు చెత్తను తరలిస్తున్నాయా లేదా అన్న విషయాన్ని పరిశీలించారు. ప్రజలతో మమేకమై వర్కర్స్ పని తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాజీవ్ పార్క్‌రోడ్ వద్ద త్వరలో ఏర్పాటుచేయబోయే ఈట్ స్ట్రీట్ కు సంబంధించిన దుకాణాల స్థలాల ఏర్పాటుపనులను రెవిన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. కమిషనర్ సంబంధిత సిబ్బందికి తగిన సూచనలు ఇస్తూ, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే, త్వరలోనే ఈ దుకాణాల ఏర్పాటు కోసం ఆక్షన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఆకస్మిక తనిఖీ లో భాగంగా 26వ డివిజన్‌లోని మాసాపేట -1 2 సచివాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది హాజరు రికార్డులను పరిశీలించి, సిబ్బందితో సమావేశమయ్యారు. సిబ్బంది కొరతతో పాటు కంప్యూటర్లు సరిగా పనిచేయకపోవడంపై వారు తమ వినతులు తెలియజేయగా, కమిషనర్ సంబంధిత అధికారులతో వెంటనే చర్చించి సమస్యలను తక్షణమే పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు.తదుపరి, సచివాలయం పరిధిలో జరుగుతున్న శానిటేషన్ పనులను కమిషనర్ పరిశీలించారు. వీధుల్లో రహదారులు, కాలువలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ పర్యటనలో నగరపాలక సంబంధిత అధికారులు పాల్గొన్నారు.